


www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

బుధవారం జూలై 03,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుజ్యేష్ఠ మాసం - బహుళ పక్షంతిథి:ద్వాదశి ఉ7.04 వరకు వారం:బుధవారం(సౌమ్యవాసరే)నక్షత్రం:రోహిణి తె4.39 వరకు యోగం:శూలం ఉ10.13 వరకు కరణం:తైతుల ఉ7.04 వరకుతదుపరి గరజి రా6.19 వరకువర్జ్యం:రా8.52 - 9.25దుర్ముహూర్తము:ఉ11.37 - 12.30అమృతకాలం:రా1.32 - 3.05 రాహుకాలం:మ12.00 - 1.30 యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 258 వైఎస్ఆర్/కడప బుధవారం 03 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 258 YSR/KADAPA Wednesday, 03 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# రాహుల్ గాంధీలా ప్రవర్తించకండి:

### . ఎన్డీయే ఎంపీలకు మోదీ సూచన

దిల్లీ: జులై 02. (తరణం బ్యూరో)కాంగ్రెస్సేతర నేత వరుసగా మూడోసారి ప్రధాని కావడాన్ని హస్తం పార్టీ జీర్ణించుకోలేకపోతోందని నరేంద్రమోదీ విమర్శించారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి రాహుల్ గాంధీ సభలో అవమానకర ప్రసంగం చేశారని దుయ్యబట్టారు.ఆయనలా ఎవరూ ప్రవర్తించొద్దని.. ఎన్డీయే (ఎంపీలంతా పార్లమెంటరీ విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ప్రధాని సూచించారు.ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా అధికార పక్ష ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు నిబంధనల విషయంలో సీనియర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కాంగ్రెస్, రాహుల్‌గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సమావేశంలో మోదీ ప్రసంగం వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు.రాహుల్ ప్రసంగంపై దుమారం.. కొన్ని వ్యాఖ్యలు తొలగింపు"నిన్న పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత ప్రవర్తించిన తీరు అమర్యాదకరం. స్పీకర్ స్థానాన్ని ఆయన అవమానించారు. ఆయనలా ఎన్డీయే సభ్యులెవరూ ప్రవర్తించొద్దు. కొన్ని దశాబ్దాల పాటు ప్రధాని కుర్చీని ఓ కుటుంబం తన గుప్పిట్లో ఉంచుకుంది. కానీ మా ప్రభుత్వం దేశ నేతలందరికీ సమాన గౌరవం ఇస్తుంది. పార్టీలకు అతీతంగా దేశంలోని ప్రతీ ఎంపీ తమ కుటుంబసభ్యులతో కలిసి ప్రధానమంత్రి సంగ్రహాలయ్ (గతంలోని నెహ్రూ మ్యూజియం)ను సందర్శించాలి. అందులో మాజీ ప్రధాని నెహ్రూ నుంచి మోదీ వరకు ప్రధానుల ప్రయాణాన్ని అందంగా ప్రదర్శించారు. వారి జీవిత విశేషాలను మనమంతా తెలుసుకోవాలి" అని



ప్రధాని ఎంపీల ు సూచించినట్లు రిజిజు తెలిపారు.ఎంపీలు తాము మాట్లాడాలనుకున్న అంశంపై ముందుగానే అధ్యయనం చేయాలని మోదీ తెలిపారు. మీడియా ముందు అనవసర వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువగా ఉండాలని, దేశ సేవకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని సూచనలు చేశారు.

# హైదరాబాద్‌లో లైఫ్ ట్యాక్స్ సమస్యను పరిష్కరించండి..

### లోకేశ్‌కు క్యాబ్ డ్రైవర్ల వినతి



అమరావతి: జులై 02. (తరణం బ్యూరో)ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌ను హైదరాబాద్‌లో ఉంటున్న ఏపీ క్యాబ్ డ్రైవర్లు కలిశారు. తెలంగాణ ప్రభుత్వ నిబంధనలపై వినతిపత్రం అందజేశారు.ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో తమ వాహనాలకు మళ్లీ లైఫ్ ట్యాక్స్ చెల్లించాలని అక్కడి అధికారులు చెబుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటికే వాహనాలకు లైఫ్ ట్యాక్స్ కట్టామన్నారు. మరోసారి లైఫ్ ట్యాక్స్ కట్టడం వల్ల ఆర్థికంగా తీవ్ర నష్టపోతామని విన్నవించారు. హైదరాబాద్‌లో ఏపీ వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారని లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 6న జరగనున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీలో తమ సమస్యకు పరిష్కారం లభించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో తమ వాహనాలకు మరికొంతకాలం వెసులుబాటు కల్పించాలని కోరారు.

# రాహుల్ ప్రసంగంపై దుమారం.

### . కొన్ని వ్యాఖ్యలు తొలగింపు

దిల్లీ: జులై 02. (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ సోమవారం లోక్‌సభలో చేసిన ప్రసంగం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.ప్రతిపక్షం తరఫున రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చను ప్రారంభించిన ఆయన.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అగ్నివీర్, మైనార్టీ తదితర అంశాలపై మోదీ వీ వీసర్కారుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై అధికార పక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే స్పీకర్ ఆయనపై చర్యలు తీసుకున్నారు.రాహుల్పసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ ) వెల్లడించింది. సభాపతి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. హిందూమతాన్ని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలతో పాటు, భాజపా, ఆర్ఎస్ఎస్, అగ్నివీర్, మోదీ, నీట్ పరీక్షల్లో అక్రమాలపై ప్రతిపక్ష నేత అన్న మాటలను తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం పేర్కొంది.హిందువుల పేరుతో హింసను ప్రోత్సహిస్తున్న భాజపా, ఆర్ఎస్ఎస్'జై సంవిధాన్' అంటూ చర్చను ప్రారంభించిన రాహుల్ గాంధీ దాదాపు ఒక గంట 40 నిమిషాల పాటు ప్రసంగించారు. ఆయన మాట్లాడుతున్నంతసేపు అధికార పక్షం నుంచి పలువురు కేంద్రమంత్రులు, ఎంపీలు పదేపదే అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ కూడా రెండుసార్లు ప్రసంగాన్ని అడ్డుకుని రాహుల్ వ్యాఖ్యలను ఖండించారు. ఈసందర్భంగా సభలో కొన్ని మతపరమైన ఫొటోలను



రాహుల్ చూపించారు. దీనిపై అధికారపక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ వివాదానికి గానూ ఆయన క్షమాపణ చెప్పాలని భాజపా డిమాండ్ చేసింది.

# మాకు 80 సీట్లు వచ్చినా ఈవీఎంలను విశ్వసించం:

### అఖిలేశ్ యాదవ్



దిల్లీ: జులై 02. (తరణం బ్యూరో)పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు.తాజాగా ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ఎపర్ లీక్, ఈవీఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తర్‌ప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు."ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటూ వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెప్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు" అని భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు.నీట్ అవకతవకలపై మాట్లాడుతూ.. "అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోంది" అని మండిపడ్డారు. "ఈవీఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఈవీఎంల సమస్య ఇంకా అలాగే ఉంది" అని ఆందోళన వ్యక్తంచేశారు. అయోధ్యలో భాజపా ఓటమి.. పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. "కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి" అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.మోదీ ప్రపంచంలో అవన్నీ సాధ్యమే: రాహుల్లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ(స్పందించారు. "మోదీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోని. నిజం ఎప్పటికీ నిజమే" అని రాహుల్ స్పష్టం చేశారు. తన ప్రసంగంలోకి కొన్ని మాటలను తొలగించడంపై స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. దాని గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# ఆ వీడియో చేసినందుకు చిరంజీవికి ధన్యవాదాలు:

### సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: జులై 02. (తరణం బ్యూరో)తెలంగాణలోని సినిమా థియేటర్ల యజమానులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిపై అవగాహన కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దీనికి సంబంధించిన వీడియోలను థియేటర్లలో కచ్చితంగా ప్రదర్శించాలన్నారు.అలా ప్రదర్శించిన థియేటర్లకే భవిష్యత్తులో అనుమతులు జారీ చేస్తామన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టీజీ న్యాబ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో వాహనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం రోజు ప్రముఖ సినీనటుడు చిరంజీవి ముందుకొచ్చి ఓ వీడియోను రికార్డు చేసి పంపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సినీ నటులు నిమిషం నుంచి రెండు నిమిషాలు నిడివి ఉన్న వీడియోలను రికార్డు చేసి పోలీసులు, ఉన్నతాధికారులకు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు."60 ఏళ్ల పోరాటం, వందలాది విద్యార్థుల త్యాగంతో తెలంగాణ ఏర్పాటైంది. సమాజంలో వచ్చిన మార్పు, బలహీనతలను ఆసరాగా చేసుకుని కొంతమంది అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుని నేరాలకు పాల్పడుతున్నారు. నేరాల కట్టడికి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాం. వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. సిబ్బందితో పాటు నిధులు కేటాయిస్తున్నాం. సైబర్ నేరాలు అతిపెద్ద సమస్యగా మారాయి. వీటి నియంత్రణకు సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారు. బాధితులు పోగొట్టుకున్న సొమ్మును తిరిగి ఇస్తున్నారు. ఇందుకు వారిని అభినందిస్తున్నాను.గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యం వల్ల నేడు కళాశాలలు, స్కూళ్లలోనూ గంజాయి




దొరుకుతోంది. వీటిపై చర్యలు తీసుకునేందుకు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నాం. కేవలం సంపన్నులే కాకుండా మధ్యతరగతి, పేద యువకులు కూడా గంజాయికి బానిసలుగా మారుతున్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ అరికట్టడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి పదోన్నతులు కల్పిస్తాం. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి దీనికి సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేస్తాం. మీడియా కూడా రాజకీయ వ్యవహారాలే కాకుండా డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి కృషి చేయాలని కోరుతున్నాం" అని సీఎం అన్నారు.

# పండుగలా ప్రారంభమైన పించన్ల పంపిణీ

## నెల్లూరు సిటీ పరిధిలోని యలమల వారిదిన్నెలో పించన్లు అందించిన ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ







నెల్లూరు జూలై 2(తరణం బ్యూరో )జిల్లాలో పించన్ల పంపిణీ అట్టహాసంగా ప్రారంభమైంది ఉదయం 6 గంటల నుంచే పింఛనుదారుల ఇళ్ల వద్దకే పింఛన్లు రావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు సిటీ పరిధిలోని యలమల వారి దిన్నెలో సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ పింఛన్ల పంపిణీని అట్టహాసంగా ప్రారంభించారు. ఇంటి వద్దకే వెళ్లి పెరిగిన పెన్షన్ అమౌంట్ను లబ్ధిదారులకు అందించారు. వృద్ధులకు, వితంతువులకు 4000 తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలకి సంబంధించిన 3000 రూపాయలు మొత్తం కలిపి 7000 రూపాయలను అందించారు. దివ్యాంగులకు 6000 పెన్షన్ అందించి వారిలో సంతోషం నింపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కుష్టి వ్యాధిపై అపోహాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించండి..

## కుష్టి వ్యాధి పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు జూలై 2(తరణం బ్యూరో )జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో దాగి ఉన్న కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో జులై 18 నుండి ఆగస్టు రెండు వరకు 15 రోజులు పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలు కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో %శీ% నుంచి 6 సంవత్సరాల వయసు వయసులో పిల్లలందరికీ కుష్టి వ్యాధి పరీక్షలు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఖాదర్ వలీ, జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిఎ. హేనా సుజన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డయోరియా నిర్మూలనకు ముందస్తు నివారణ చర్యలు చేపట్టండి..

## పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు జులై2(తరణం బ్యూరో )వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో డయోరియా ప్రబలకుండా అన్ని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డయోరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్లను వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏ ప్రాంతంలో కూడా డయేరియా లక్షణాలు కనిపించకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, నీరు నిల్వ లేకుండా ఉండేలా ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ.. జూలై 1 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జిల్లాలో డయోరియా నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా ఐదేళ్ల లోపు చిన్నారులు డయోరియా బారినపడకుండా ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి డయోరియా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ప్రతి ఇంట్లో రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలు అందజేస్తామని చెప్పారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, డయోరియా పట్ల ప్రజలను అప్రమత్తం చేయడమే ప్రధాన




లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డయోరియా నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శివలింగాలను తయారుచేసి న రాజంపేట మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



రాజంపేట. జూలై.2 (తరణం ప్రతినిధి)కార్తీక మాసంలో కాశీలో నిర్వహించే కోటి శివలింగాల మహోత్సవానికి రాజంపేటకు చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో కొన్ని వేల శివలింగాలను తయారు చేశారు. ఈ సందర్భంగా తిరుమల, తిరుపతి నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన మట్టితో ఈ శివలింగాలను తయారు చేశామని వారు తెలిపారు. రూపుదిద్దుకున్న శివలింగాలతో సోమవారం రాజంపేట పట్టణంలోని అమ్మవారి శాల, ఆంజనేయస్వామి ఆలయం, శివాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. తాము తయారుచేసిన శివలింగాలను ప్రత్యేకంగా ప్యాక్ చేసి తిరుమలకు పంపిస్తున్నామన్నారు.వారు అక్కడి నుంచి వారణాసికి పంపడం జరుగుతుందని తెలిపారు. దేశ రాష్ట్రవ్యాప్తంగా పలువురు తయారుచేసిన శివలింగాల తో కార్తీక మాసంలో వారణాసిలో సామవేదం షణ్ముఖ శాస్త్రి ఆధ్వర్యంలో కోటి శివలింగాల మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని చెప్పారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయము నందు శ్రీ లక్ష్మీ గాయత్రీ మహిళా సంఘం ఏర్పాటు.

## ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ.

మదనపల్లి జులై 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం చిప్పిలి గ్రామం చిట్టి అన్నవరము లో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయము నందు ఆలయ కమిటీ కి అను బంధం గా ఆలయ కమిటీ ద్వారా నూతనంగా శ్రీ లక్ష్మీ గాయత్రీ మహిళా కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగినది. సోమవారం సోమవారం సాయంత్రం 6 గంటలకు జరిగిన ఈ సమావేశానికి 83 మంది మహిళా సభ్యులు హాజర య్యారు. ఇందులో భాగంగా నూతన కమిటీ సభ్యులుగా మహిళలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశం నందు ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కంచేపల్లి అమరనాథ్, ఆలయ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ, కోశాధికారి విరూపాక్షం దివాకర్, ఆలయ పాలక మండలి సభ్యులు మునిగోటి శ్రీనివాసశర్మ, సరస సుబ్ర మణ్యం, డాక్టర్ ఆలూరు శ్రీకర్, కామకోటి ప్రసాద రావు, మునిగోటి సీటీఎం. కుమార్, అక్షింతల కుమారస్వామి, అన్న సాగరం రవి కుమార్, ఆలయ అర్చకులు ఫణితేజ,ఆలయ సభ్యులు వేదాంతం చంద్రశేఖర్, అప్పళంభట్ల సురేష్ బాబు, ఆలూరు మురళీధర్, మోక్షగుండం మురళీధర్ అనంతలక్ష్మీ శివకుమార్ శర్మ, ఉదయగిరి కోదండ రామయ్య, కోసువారిపల్లి కేశవాచార్యులు పాల్గొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ లక్ష్మీ గాయత్రీ మహిళా సంఘం సభ్యుల వివరాలు :గౌరవ అధ్యక్షురాలు గా గొల్లాపిన్ని ( మునిగోటి ) రమాదేవి కృష్ణమూర్తి,అధ్యక్షురాలు గా అప్పలభట్ల శ్రీలతసురేష్, ప్రధాన కార్యదర్శి గా ఉప్పినెల్లి విజయ రామమూర్తి, కోశాధికారి విరూపాక్షం సుబ్బలక్ష్మీ దివాకర్, సమన్వయకర్త గా




వైద్యం లలితా రామకృష్ణ శర్మ , కార్యనిర్వాహక సభ్యురాళ్ళుగా సర్వ మహేశ్వరుల యశోదమ్మ శివశంకర్, మునిగోటి ఉమాలక్ష్మీ శ్రీనివాస శర్మ, ఆలూరు సుజాత చంద్రశేఖర్, ఆలూరు కళ్యాణీ శ్రీకర్, ఆలూరు అరుణ గౌరీశంకర్ , సరస గిరిజ సుబ్రమణ్యం, ఆల్వకొండ సుధారాణీ శ్రీనివాస్, వేదాంతం సుచిత్ర చంద్రశేఖర్, మునిగోటి పద్మలత కుమార్, అన్నసాగరం పద్మజ రవి కుమార్, మోక్షగుండం ఉత్పల మురళీధర్, అనంత లక్ష్మీ భార్గవి శివకుమార్ శర్మ, అవధానం గాయత్రీ శివకుమార్, కామకోటి శారద ప్రసాదరావు, అక్షింతల శైలజ కుమార స్వామి, గొల్లాపిన్ని ఛాయాదేవి రవీంద్రబాబు, మునిగోటి జానకీ సుందరరామ శర్మ , పురోహితం సుమనశ్రీ సాయినాథ చక్రవర్తి, కొటిక సుమిత్ర సుదర్శన్ లు ఎంపికయ్యారు.

# తెలుగుదేశం ప్రభుత్వ సుపరిపాలన ప్రారంభం

## -టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్.



కడప, చిన్నచౌక్, జులై -02- (తరణం విలేఖరి)-సోమవారం కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు కడపనగరం 20వ డివిజన్ రాజీవ్ పార్కువద్ద నిర్వహించిన ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బందితోకలిసి టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పాల్గొని లబ్ధిదారులకు పింఛను పంపిణీచేశారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ మాటఇచ్చి నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిలకు స్థానికప్రజలు, లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారనితెలియజేశారు. తెల్లవారుఝామునుండే సచివాలయ సిబ్బంది ఇంటిటింటికి వెళ్లి పింఛనుదారులకు అందించడం చారిత్రాత్మకమని కనీవినీ ఎరుగని రీతిలో కన్నుల పండుగలా పింఛను పంపిణీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు నరసింహారెడ్డి, నంద్యాల వేణుగోపాల్, గాయత్రి, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ ఇస్తాడు

## లైన్స్ క్లబ్ సభ్యులు

రాజంపేట.జూలై.2 తరణం ప్రతినిధి)రాజంపేటలో ఐఎంఎ హాల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే వైద్యులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి సి రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై ఒకటో తారీఖున జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా డాక్టర్లకు ఎంతో గౌరవ మైన బాధ్యత ఉందని రోగులకు సరైన సమయంలో సరైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. వైద్యుల దినోత్సవ సందర్భంగా రాజంపేటలోని ప్రముఖ వైద్యులు ఆయన డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శ్రీహరి,డాక్టర్ అబూబకర్ లను సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంగరాజు నరసింహరాజు, కార్యదర్శి పీ. సంతోష్,కోశాధికారి నరసింహ,సభ్యులు డాక్టర్ సుధాకర్, పోతుగుంట రమేష్ నాయుడు, పిడికిట్టి నాగేశ్వరరావు, పెనిగల్లపాటి చంద్ర, టి.




లక్ష్మీనారాయణ, షేక్ అబ్దుల్లా, ఏ వెంకటసుబ్బయ్య, డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ బాలరాజు, లయన్ నాజర్, రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

03.07_Thur-Tharanam 1-8.qxd 7/2/2024 7:51 PM Page 3



# ఖాజీపేట టీచర్ ఉమాదేవిని సస్పెండ్ చేయాలి.

### -ఎస్ ఎఫ్ ఐ.



కడప, చిన్న చౌక్, జులై -02-(తరణం విలేఖరి)-మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ అవటం జరిగింది. వారిని కడప రిమ్స్ హాస్పటల్ కి తీసికొనిరాగా భారత విద్యార్థి సంఘం (ఎస్ ఎఫ్ ఐ ) వారిని పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కకారణాలను తెలుసుకోవటం జరిగింది. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉ పాధ్యకుడు మనోజ్,జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ లు మాట్లాడుతూ ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో సరైన నీటి వసతి, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంవలన ఫుడ్ పాయిజన్ అయిందని,ఫుడ్ పాయిజన్ఆయినవారిని రిమ్స్ కు తరలించడం జరిగిందన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలకు సరైనవైద్యం అందించాలని, అలాగే అక్కడున్న ఉపాధ్యాయురాలు ఉమాదేవి విద్యార్థినిలను పట్టించుకోకుండా చాలా నిర్లక్యంగా ఉండటం చాలాదుర్మార్గమని వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని కోరారు.అదేవిదంగా గతంలో జిల్లాలో ముద్దనూర్ ప్రాంతంలో కూడా ఇలాగే ఫుడ్ పాయిజన్ కావడం జరిగిందని, కాబట్టి వెంటనే ఇలాంటివి ఏ ప్రాంతంలోకూడా పునరావృతం కాకుండా చూడాలని, ఖాజీపేట మండలంలో వైద్య సిబ్బంది ఉన్నప్పటికి పాఠశాలలో ఎటువంటి మెడికల్ క్యాంపులు పెట్టకపోవటంలో లోపంఉందనిర్, కాబట్టి జిల్లా విద్యాశాఖ అధికారాలు సిబ్బందిపై ద్రుష్టిపెట్టాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి పూనుకొంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాయి సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### మాజీ సర్పంచి సుబ్రహ్మణ్యం నాయుడు





నెల్లూరు జూలై 2(తరణం బ్యూరో )ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారని,చెప్పిన ప్రకారం పించన్ల మొత్తాన్ని అందజేశారని మాజీ సర్పంచి సుబ్రమణ్యంనాయుడు,ఎంపిటిసి మాజీ సభ్యురాలు వసంతలక్ష్మి తదితరులు పేర్కొన్నారు.సైదాపురం మండలంలోని తూర్పుపూండ్ల గ్రామంలో వృద్ధులు,వితంతవులు,దివ్యాంగులు తదితరులకు సుబ్రహ్మణ్యం నాయుడు పించన్లు పంపిణీ చేశారు.ముందుగా సీఎం చంద్రబాబు చిత్ర పటానికి నాయకులు, పింఛన్ లబ్ధిదారులు సిబ్బంది పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం నాయుడు,వెంకటసుబ్బయ్యనాయుడు,రమేష్.తిరుపాలు,సుబ్బయ్య నాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి.వారి ఉనికిని చాటుకునేందుకే ఇలాంటి విమర్శలు

### .ఎమ్మెల్యే
### పు త్తకృష్ణ చైతన్య రెడ్డి.
### అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించం.
### అభివృద్ధి దిశగా తమ పాలన సాగుతుంది.
### క్రమశిక్షణకు మారుపే పేరు టీడీపీ.

కమలాపురం, జూలై 2(తరణం విలేఖరి) వైసీపీ నాయకులకు ఉనికిని చాటుకున్నందుకే ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారము మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో అభివృద్ధే తప్ప విధ్వంశాలకు తావుండదని ఎమ్మెల్యే అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై తమ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజా వేదికను మొదలుకొని అనేక విధ్వంసాలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. కమలాపురంలో గడచిన ఐదేళ్ల పనులలో అభివృద్ధి శూన్యమన్నారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు ఖాదర్ బాష, దివాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, దాది రామయ్యలు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా లోనే మదనపల్లి మండలం లో అత్యధిక పెన్షన్ దారులు.

### రెండవ రోజు కి వంద శాతం పెన్షన్లు పంపిణి పూర్తి.
### ఎంపిడిఓ భాను ప్రసాద్.

మదనపల్లి జులై 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి మండలానికి సంబంధించి మంగళవారం రెండవ రోజు కూడ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ భాను ప్రసాద్ తెలిపారు. మండలంలో మొత్తము 24 సచివాలయాల కు గానూ, అన్ని రకాల పెన్షన్లు కలిపి 14,173 మంది కలవన్నారు. ఇది అన్నమయ్య జిల్లాలోనే అత్యదిక పెన్షన్లు కలిగిన మండలమని గుర్తు చేశారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి 10 వరకు డోర్ టు డోర్ పెన్షన్లు పంపిణీ 215 మంది సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణి చేయడం జరిగిందన్నారు. దింతో మొదటి రోజు 94.32 శాతం (13,373) పంపిణీ జరిగిందని వెల్లడించారు. మిగిలిన 799 పెన్షన్లు పంపిణీ రెండవ రోజు మంగళవారం సాయంత్రం వరకు జరిగే పంపిణి తో వంద శాతం పెన్షన్లు పంపిణి పూర్తి కావడం జరుగుతుందని చెప్పారు. కాగారెండవ రోజు బసినికొండ గ్రామ పంచాయతీ నందు జరిగిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో ఎంపిడిఓ భాను ప్రసాద్, పంచాయతీ



కార్యదర్శి, డబ్ల్యూఈఏ, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు లక్ష్మన్న, ఇతర నాయకులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### దేశ చరిత్రలో సిఎం నారా చంద్రబాబు నాయుడు చిరస్థాయిగా నిలుస్తారు
### టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం

సిద్ధవటం జూలై 02(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్,జనసేన నేత అతికారి కృష్ణ లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బొగ్గుడివారిపల్లె పంచాయతీ పాలకొండ్రాయుని పల్లికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సుగవాసి బాలసుబ్రమణ్యం కు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కన్వీనర్, టిడిపి నాయకులు కుప్పాల వెంకటసుబ్బయ్య ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చి ఆయనకు పూలబుకే ఇచ్చి శాలువతో సత్కరించి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో పించనుదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తొలిసారిగా పెన్షన్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. చెప్పిన ప్రతి వాగ్దానం అమలు చేస్తామని మండల పరిధిలో రాష్ట్ర అధినాయకత్వం సూచన మేరకు ప్రతి ఒక్కరూ పాల్గొనడం కార్యకర్తల్లో నూతన ఒరవడి ఏర్పడిందని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన అన్నారు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో కార్యకర్తలతో త్వరలో అందరితో కలుస్తానని ఆయన అన్నారు రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం అని చెప్పిన



వాగ్దానం ప్రకారం పెన్షన్ పెంపు చేసి అర్హులైన వారికి 7000 అందించడం మా ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వంలో సంవత్సరానికి 250పించి పబ్లిసిటీకి ఎక్కువ ఆర్భాటని తక్కువ అంటూ గొప్పలు చెప్పుకున్నారని గత ప్రభుత్వంలో మా కార్యకర్తలు ప్రతి ఒక్కరు నష్టపోయారని ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది అని ఆయన భరోసా ఇచ్చారు పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పుడు కూడా రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని అన్నారు జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ప్రక్షాళన ఎప్పటికీ ఇలాగే ఉంటుందని అందరు కూడా అభివృద్ధి కోసం ముందుకు వెళ్దామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కూటమినేతలు పాల్గొన్నారు. మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు,తాసిల్దార్ మురాద్వావలీ,వీఆర్వో రేణుక, పంచాయతీ సెక్రెటరీ సుజాత, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను స్వయంగా పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్

లక్కిరెడ్డిపల్లె, జూలై 1: తరణం విలేఖరిపేదవారి సంక్షేమం సామాజిక భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు.సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో లబ్ధిదారుల ఇంటి వద్ద జరుగుతున్న రూ.7 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పింఛనుదారులు ఎంతమంది, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు, రసీదు తీసుకుంటున్నారా, పంపిణీలో లబ్ధిదారుల ఐరిష్ లేదా వేలిముద్రలు బాగా పడుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద జూలై నెల పింఛను రూ. 4వేలు, ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు రూ. 3వేలు కలిపి మొత్తం రూ. 7వేలు పింఛను అందిందా అని ఆరా తీశారు. ఉదయం 6 గంటల నుంచే గ్రామంలో ఇళ్ల వద్దకు వచ్చి అధికారులు పింఛను అందిస్తున్నారని... ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచిన పింఛన్ తో కలిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలుతెలియజేస్తున్నామని లబ్ధిదారులు సంతోషంగా పేర్కొంటూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వి. జ్యోతికి వితంతు పెన్షన్, సి విశ్వనాథ్



కు వృద్యాప్య పింఛను కింద రూ. 7వేలు చొప్పున లబ్దిదారులకు కలెక్టర్ స్వయంగా పింఛను అందజేశారు. ఇకపై ప్రతినెల రూ. 4వేలు పింఛను అందజేస్తారని... ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ, మండల ఇన్చార్జి మదన్ మోహన్, సచివాలయ మహిళా పోలీస్ రజని, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అతి సార వ్యాధి పై అవగాహన

### -డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి

పెల్లి మరి జూలై 02 (తరణం విలేకరి) నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నంది మండలం మరియు జి. సీ. పల్లె. హైస్కూల్స్ నందు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్టాప్ డైయారియా" క్యాంపెయిన్ జులై 1 నుండి ఆగస్టు 31 వరకు జరుగు తుందని తెలిపారు. నీళ్ల వీరేచనాలు మూడు నుండి 4 సార్లు ఐతే దానిని అతిసారా వ్యాధి అంటారు నీటిని కాచి, కానీ లేదా వడకట్టిన నీటిని త్రాగవలేనని భోజనం చేసేముందు మరుగు దొడ్డి వెల్లిన తరువాత చేతులను సుబ్రముగా కడుక్కోవాలని తెలిపారు. పిల్లలకు తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని రోట వైరస్ వాక్సిన్ వేయించడము వలన అతి సార వ్యాధి ని అరికట్టవచ్చని అన్నారు . ఒ. ఆర్. ఎస్.ద్రావణం తయారు విధానం తెలిపి ఐఇసీ మెటీరియల్ డిస్ప్లే చేసి వంట గదులను త్రాగు నీటి ట్యాంక్ ను పరి సీలించి తగిన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో రామ ప్రతాప్ ఎమ్ పి హెచ్ ఇ ఒ,, రాధ



మహేశ్వరీ సీ హెచ్ ఒ లు సుహాసిని, రేవతి, ఏ ఎన్ ఎమ్ లు సారిక, హరిత మేరమ్మ ఆశాలు పాల్గొన్నారు.

03.07_Thur-Tharanam 1-8.qxd 7/2/2024 7:51 PM Page 4



# ప్రజలు తప్పుచేశారనే వైసి పి ఆరోపణ సరైనదికాదు

**-ఓటమినుండి వైసి పి గుణపాఠాలు నేర్వాలి.**
**-కడప స్టీల్ ప్లాంట్ కొరకు టిడిపి బిజెపిపై ఒత్తిడితేవాలి.**
**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్. ఎం.ఎ.గఫూర్ డిమాండ్.**






కడప, చిన్న చౌక్, జులై -02-(తరణం విలేఖరి)-జులై 2 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు కడప స్థానిక ఉపాధ్యాయ భవన్ మీటింగ్ హాల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కేంద్రకమిటి సభ్యులు కామ్రేడ్ ఎం.ఎ.గఫూర్ మొదటిరోజు సిపిఎం "శాస్త్రీయ రాజకీయ శిక్షణాతరగతులు" ప్రారంభించి మాట్లాడుతూ... 2024సం.నందు రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసి పి ప్రభుత్వం ఘోర పరాజయానికి ప్రజలను నిందించడం వైసిపికి, జగన్ కు తగదని, అది వైసిపి, జగన్ స్వయంకృపరాధం కారణమని భావించి, ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుంటుందని ఆయన హితవు పలికారు. జగన్ సిఎంగా వ్యవహరించిన అహంకార ధోరణి, కక్షసాధింపు చర్యలు, ప్రకృతి సంపదను దోచుకునే వారికి కొమ్ముకాయటం, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, ల్యాండ్ మాఫియాలను ప్రోత్సహించడం ప్రజలు హర్షించలేదన్నారు. వైసిపి ఓటమినుండి గుణపాఠాలు నేరవాలని లేకుంటే శాశ్వతంగా ప్రజలకు దూరం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రెండవ పెద్దమిత్రపక్షంగా టిడిపి ప్రభుత్వం 16 ఎం.పి . సీట్లు ఉందని రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, ప్రత్యేకప్యాకేజీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలపై, కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణానికి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, లేకుంటే వైసిపికి పట్టిన పరిస్థితి భవిష్యత్తులో టిడిపికి పడుతుందని వారు అన్నారు. ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, ఎ.రామ్మోహన్, జి.శివకుమార్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, కె.శ్రీనివాస్ రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, కె.శ్రీనివాసులు, కె.సత్యనారాయణ, లక్ష్మీదేవి, ఏడు నియోజకవర్గాల్లోని సిపిఎం మండల నాయకులు పాల్గొన్నారు.

# హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీని వెంటనే యం.పీ.పదవి నుండి బర్తరఫ్ చేయాలి.....

**విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ.....**



కర్నూల్ జూన్ 02తరణం బ్యూరో లౌకిక భారతదేశంలో అన్ని మతాలనూ సమానంగా చూడాలన్న అంబేత్కర్ మహాశయుడు ఏర్పరచిన భారత రాజ్యాంగం యొక్క నిర్దేశాన్ని కూడా తుంగలో తొక్కి "ఓటు బ్యాంకు" రాజకీయాల కోసం నిన్న లోక్ సభలో ఇండియా కూటమి ప్రతిపక్ష కూటమి , కాంగ్రెస్ పార్టీ సభా నాయకుడు రాహుల్ గాంధీ మెజారిటీ ప్రజలు నివసించే భారతదేశంలో ఉన్న హిందువుల పట్ల అనుచితమైన ,తీవ్రమైన వ్యాఖ్యలను సభాముఖంగా చేయడం గర్హనీయం... హిందువులు ఎప్పుడూ హింస....హింస... హింస... చేస్తుంటారని అసత్యం... అసత్యం.... అసత్యాన్నే పలుకుతుంటారని తీవ్రమైన మతవిద్వేషాన్ని కలిగి ఉంటారని హిందూ సనాతన ధర్మం పై ఏమాత్రం అవగాహన లేని రాహుల్ గాంధీ గౌరవ రాజ్యసభ లో అనడం"లి అతని తెలివితక్కువ తనానికీ నిదర్శనమనీ ,తాను రాజీనామా చేసిన కేరళలోని వాయనాడ్" నుండి తన చెల్లెలైన ప్రియాంకా గాంధీని గెలిపించుకోవడానికి ఇంతనీచానికి దిగజారి మాట్లాడటం రాహుల్ గాంధీ కే చెల్లిందని ఈరోజు విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉ: 11:30 కు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు గల గాంధీ మహాత్ముని విగ్రహం ముందు జరిగిన నిరసనధర్నా లో కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ దుయ్యబట్టారు. ఇంకా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని హిందువులంతా రూ చీము,నెత్తురు లేక ఉన్నారా. తమ ధర్మాన్ని ఇంతలా అవమానిస్తున్న రాహుల్ గాంధీని గుడ్డిగా సమర్థించడం సబబేనా అని ప్రశ్నించారు.....కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ 75 సం.లుగా కాంగ్రెస్ పార్టీ మతరాజకీయాలను,ఓటుబ్యాంకు రాజకీయాలను చేస్తూ తన పబ్బాన్ని గడపాలని చూస్తోందనీ కాంగ్రెస్ చేసే అన్ని చర్యలనూ హిందూ సమాజం గమనిస్తున్నదనీ,సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పాలని హిందూ సమాజాన్ని కోరుతూ....నిన్న లోక్ సభలో హిందువుల గురించి అనుచితంగా మాట్లాడిన రాహుల్ గాంధీ ని పార్లమెంట్ సభ్యత్వాన్ని బర్తరఫ్ చేయాలని, బేషరతుగా అశేష హిందూ సమాజానికి బహిరంగంగా, సభాముఖంగా క్షమాపణలు తెలియజేయాలనీ, లేని పక్షంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో క్షమాపణ చెప్పే వరకూ నిరాహార దీక్షలు, ధర్నాలు,రాస్తారోకోలు నిరంతరం కొనసాగుతాయనీ, నిరసనను జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప జేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో.....విభాగ్ బజరంగ్ దళ్ కన్వీనర్ నీలి నరసింహ,జిల్లా సహకార్యదర్శులు గోవిందరాజులు ఈపూరి నాగరాజు, జిల్లా బజరంగ్దళ్ టోలీ సభ్యులు సాయిరామ్, రాము, నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు, ప్రఖంధ కార్యకర్తలు కరణం సుధాకర్, దాదిపోగు రాజు, దాదిపోగు చంద్రన్న, రాంబాబు, సంజీవయ్య,బాబురావు, త్రిలోక్నాథ్, నరసయ్య, ఓబులే, మధు, నరసింహ విభాగ్ పవన్, జిత్తు, సాయినాథ్, రక్షిత్, సుశాంత్, పనింద్ర,జేపీ జయప్రకాశ్ సింగ్, మహేంద్ర సింగ్, వెంకటేష్ సింగ్, శివా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి పెద్దపీట

**నిర్మాణ దశలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేస్తాం**
**నాణ్యత భోజనం అందించుకుంటే చర్యలు తప్పవు**
**ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి.**






కమలాపురం, జూలై 2(తరణం విలేఖరి)ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తారని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.మంగళవారం కమలాపురం బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు (విద్య కిట్టు) పాఠ్య పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే చైతన్యా రెడ్డిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాజా పర్వీన్, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మాణ దశలో ఉన్న భవనాలను పూర్తిచేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నాడు నేడు పేరుతో పాఠశాలల రంగులు మార్చారే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పాఠశాల మెరుగైన వసతులు కల్పనలో తమ వంతు కృషినందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. పాఠశాల ప్రాంతంలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. మండలంలో ప్రతి పాఠశాలలో నాణ్యత ప్రమాణమైన భోజనాన్ని పిల్లలకి అందించాలని లేకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాష, వాసుదేవ రెడ్డి ,దివాకర్ రెడ్డి, దాటి రామయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కుమార్తె పుట్టినరోజున పలు సేవా కార్యక్రమాలు 100 పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ.

**పేదల ఆర్థిక సహాయం.**



కమలాపురం జూలై 2(తరణం విలేఖరి)కమలాపురం బాలికల ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకుషిరిడి సాయి రైస్ మిల్ ఓనర్, మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు,మీగడ రామ సుబ్బారెడ్డి దుస్తులను పంపిణీ చేశారు. మంగళవారము మీగడ రామ సుబ్బారెడ్డి తన కుమార్తె సాయి తేజ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక బాలికలు ఉన్నత పాఠశాలలో ఆయన పలు సేవా కార్యక్రమాలను చేసారు. వందమంది విద్యార్థులకు దుస్తులను,ఆ పాఠశాలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఆ పాఠశాలలోని పేద విద్యార్థికి రాణి, పట్టణంలోని వికలాంగురాలైన సుజనా, దీర్ఘకాలిక వ్యాధి గస్తురాలైన కళావతులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని చేశారు. ఆయన ప్రతి ఏడాది తన కుమార్తెల పుట్టినరోజు సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో ఇలా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆ పాఠశాల ఆధ్యాపక బృందం అన్నారు.

# సంక్షేమం అంటే తెలుగుదేశం పార్టీ.

**వాలంటీర్లు వ్యవస్థ కంటే మెరుగుగా ఎన్టీఆర్ భరోసా పించను పంపిణీ.**
**నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే షాజహాన్ బాష పించన్లు పంపిణీ.**
**టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్.**




మదనపల్లి జులై 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వాలంటీర్లు లేకపోతే పించన్ల పంపిణీ జరగదని గత వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని కానీ అదంతా వైసిపి ఎత్తుగడని వారు లేకుండానే పింఛన్లు పంపిణీ ఒకే రోజు 95 శాతం పూర్తి చేయడం సీఎం చంద్రబాబు నాయుడు అపార అనుభవం ద్వారానే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లె సర్కిల్ టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమం అంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటే సంక్షేమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామి మేరకు రూ.4 వేల రూపాయల పించను తోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రూ.మూడు వేల కలిపి రూ.7 వేల రూపాయలు ఇవ్వడం చరిత్రలో మిగిలిపోతుందని అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారుల దగ్గరకు వెళ్ళి పంపిణీ చేయడం దేశ చరిత్రలో ప్రప్రథమం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల 18 వేల 496 మంది లబ్ధి దారులకు ఎన్టీఆర్ భరోసా పేరుతో అందించడం చారిత్రికం అన్నారు. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్య కారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవి బాధితులు లకు రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంపు, దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంపు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు మంచానికే పరిమితం అయిన వారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు పెంపు, కిడ్ని, కాలేయం, తలసీమియా వారికి రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచడం, కుష్టు వ్యాధి కారణంగా వికలాంగులు మారిన వారికి రూ.6 వేలు ఇవ్వడం చారిత్రాత్మకమని వెల్లడించారు. పించను పథకం ప్రారంబించిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అయితే పించను పెంపుదలకు కారకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం పించను రూ.4 వేల రూపాయలు చేసిన ఘనత చంద్రబాబునాయుడే దక్కించుకున్నారని కొనియాడారు. మదనపల్లె నియోజక వర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాష సోమవారం ఒక్క రోజే 120 చోట్ల పించను పంపిణీ చేసి రికార్డు సృష్టించాడని ఆర్జే వెంకటేష్ కొనియాడారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు అన్వర్ బాష, ప్రభాకర్, జింకల నరసింహులు, నాగరాజు, బద్రీనాథ్, రామాంజులు నాయుడు పాల్గొన్నారు.

03.07_Thur-Tharanam 1-8.qxd 7/2/2024 7:51 PM Page 5



# శ్రీ చైతన్య స్కూల్ లో గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాంలో మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

శేరిలింగంపల్లి, జూలై 02 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజక వర్గంలో వాతావరణంలో వస్తున్న గ్లోబల్ వార్మింగ్ ను నివారించడానికి ఇప్పుడు దేశవ్యాప్తంగా గో గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం నడుస్తుంది. అందులో భాగంగా శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ నల్లగండ్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పాత్రికేయుడు, టిజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పి.నర్సింలు విచ్చేశారు. ఈ సందర్భంగా అంతరిక్ష పరిశోధన రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్ కాంపిటీషన్, ఎస్సే రైటింగ్, చెట్ల పెంపకం పై అవగాహన కలిగేలా ర్యాలీ కార్యక్రమం నిర్వహించి, చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. అన్ని రంగాల్లో రాణించేలా ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలా నేది మా ముఖ్య ఉదేశ్యం అని పాఠశాల ప్రిన్సిపల్ యు.వాణి తెలిపారు. ప్రతీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఎప్పటికప్పుడు చైతన్య%శీ% తీసుకువస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థులకు సామజిక స్పృహ, సమాజంపై అవగాహనా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నర్సింలు సూచించారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్స్ యాజమాన్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగరాజు, సీ.బ్యాచ్ ఇంచార్జ్ శ్రీలక్ష్మి, తెలుగు శాఖ హెచ్ఓడి రంగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్స్ స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

## జిన్నారం ఎంపిపి..రవీందర్ గౌడ్

పఠాన్ చేరు, జూలై 02 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు హెట్రో యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు బ్యాక్స్, యూనిఫాస్ లు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ తో కలిసి హేట్రో యాజమాన్య ప్రతి నిధులు విద్యార్థిని, విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ..మెట్రో యాజమాన్యం పంపిణీ చేస్తున్న స్కూల్ బ్యాగ్స్ యూనిఫామ్ అందించడం అభినందనీయమని అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సదుపాయాలు ఉన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని కోరుకున్నారు. అనంతరం జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్, ఎంపీపీ సహకారంతో న్యూ ల్యాండ్ యాజమాన్య సంస్థ ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ స్క్రీన్ అడిగిన వెంటనే యాజమాన్యం పంపించినందుకు జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ న్యూ ల్యాండ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కొరబోయిన లావణ్య నరేష్, మెట్రో యాజమాన్య ప్రతినిధులు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, మృదుల, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల



నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల సెక్రెటరీ పల్నాటి భాస్కర్, ఎర్రవల్లి ప్రవీణ్, తౌరి వినోద్, విష్ణుమూర్తి, మ్యదారి ప్రవీణ్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ భాస్కర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యద్దన పూడి వెంకటరత్నం రచించిన శ్రీకృష్ణదేవరాయ చరిత్ర పుస్తకంను భేరి రామచందర్ యాదవ్ బహుపదించిన గ్రంథ ప్రచరణకర్త ఆల బాలయ్య

శేరిలింపల్లి, జూలై 02 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి యద్దనపూడి వెంకటరత్నం కలం నుండి వెలువడిన ఉత్గ్రంథం" యదుకులోద్భవ, యాదవ కులాంబరద్యుమణి శ్రీకృష్ణదేవరాయలు పరిశోధన గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథాన్ని ప్రచురించిన ఆల బాలయ్య యాదవ్ శ్రీకృష్ణదేవరాయల చరిత్ర పుస్తకాన్ని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కి అందజేశారు. రచయిత యద్దనపూడి వెంకటరత్నం శ్రీకృష్ణదేవరాయలు యాదవ కులస్తుడని సమర్థించడానికి ఎన్నో ఆకారాలు చూపించారు. మరెన్నో శాసనాలు శోధించారు, అనేక గ్రంథాలు పరిశీలించారు. అనేక వ్యాసాలను అవగాహన చేసుకున్నారు. వాస్తవాలను వెలికి తీసి శ్రీకృష్ణదేవరాయలు యాదవ కులస్తుడని ఈ సందర్భంగా ఈ పుస్తక ప్రచురణకర్త ఆల బాలయ్య యాదవ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయలు యాదవ వంశస్తుడని చంద్రవంశ క్షత్రియుడని యాదవ రాజు అని వాళ్లు వేయించిన శాసనాల ద్వారా తెలుస్తుంది అని అన్నారు. ఆనాటి కవులు కూడా వారి రచనల్లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. కానీ కొన్ని కులాల వారు శ్రీకృష్ణదేవరాయలు మా కులస్తుడని చెప్పుకోవడం ఖండించదగినదని అన్నారు. యద్దనపూడి వెంకటరత్నం శ్రీకృష్ణదేవరాయల కులాన్ని గురించిన వాస్తవ చరిత్రను లోకానికి అందించాలని దృఢ సంకల్పంతో ఆధారాలతో సహా ఈ పుస్తకాన్ని రచించారు అని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు అంతటి మహా చక్రవర్తిని కేవలం కులకోణంలో చూడకూడదని అటువంటి మహా పురుషుడు అందరివాడుగానే గౌరవించబడాలని అన్నారు. ఈ



సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయలు యాదవ వంశస్తుల గొప్ప చక్రవర్తి మంచి పరిపాలన అందించిన రాజు అని అన్నారు. యాదవులు కచ్చితంగా యాదవ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు చరిత్రను తెలుసుకోవాలని అది మన వారసత్వమని, యాదవ కులోద్భవ, యాదవ కులాంబరద్యుమణి శ్రీకృష్ణదేవరాయలు పరిశోధనా గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు కొట్టు హరిబాబు యాదవ్, ప్రసాద్ యాదవ్, సురేష్ యాదవ్, గోపి యాదవ్, శివా యాదవ్ నర్సింహా యాదవ్, యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వర్క్ షాప్ సదస్సులకు..గీతం అధ్యాపకులు

పఠాన్ చేరు, జులై 02 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని గీతం యూనివర్సిటీ లో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వర్క్ షాప్ లో, సదస్సులలో పాల్గొని, ఉపన్యసించడానికి గీతం, హైదరాబాద్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం అధిపతి డాక్టర్ సయంతన్ మండల్, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోంధాలే రాహుల్ హిరామన్లు విదేశాలకు బయలుదేరి వెళ్లారు. ఫ్రాన్స్ లోని నాటింగ్ హామ్ ట్రెంట్ యూనివర్సిటీ పోస్టికలోనియల్ అండ్ గ్లోబల్ స్టడీస్ రీసెర్చ్ గ్రూప్, యూనివర్సిటీలోని పరిశోధనా కేంద్రం ఎమ్మె (ఈఎంఎంఏ) ఆధ్వర్యంలో జూన్ 27- 28న నిర్వహించిన బంగ్లా, మరాఠీ దళిత పక్ష పత్రికల యొక్క మెనీలైన్స్ అండ్ ఆఫ్టర్లైన్స్ అనే వర్క్ షాప్ లో ప్రసంగించడానికి డాక్టర్ సయంతన్ మండల్, డాక్టర్ జోంధాలే రాహుల్ హిరామన్లు ఆహ్వానం అందుకున్నారు. వారిద్దరూ 2022 నుంచి బంగ్లా, మరాఠీ దళిత పీరియాడికల్స్పై కొనసాగిస్తున్న పరిశోధనను యూకే- ఆధారిత పీహెచ్ స్కాలర్ లకు పరిచయం చేయడం, పిరియాడియల్ సంస్కృతిపై పరిశోధన కొనసాగించేందుకు శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు ఒక పద్ధతిని అలవరచడం ఈ వర్క్ షాప్ లక్ష్యం. ఈ కార్యక్రమం తరువాత, యునైటెడ్ కింగ్డమ్ లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ లో జులై 1 నుంచి 5 వ తేది వరకు నిర్వహిస్తున్న గ్లోబల్ బుక్ కలర్స్. మెటీరియలిటీస్, కొలాబరేషన్, యాక్సెస్ అనే పేరుతో సొసైటీ ఫర్ ది హిస్టర్ ఆఫ్ ఆథర్షిప్, రీడింగ్, అండ్ పబ్లిషింగ్ 2024 సదస్సులో డాక్టర్ నయంతన్, డాక్టర్ రాహుల్ ఉపన్యసిస్తున్నారు. వర్తమానంలో,



గతంలో విశ్వవ్యాప్తంగా పుస్తకాలు,అంతర్జాతీయ వర్క షాప్ లో ప్రసంగిస్తున్న సయంతన్, రాహుల్ గ్రంథాలు ఎలా తయారు చేశారు. ఎలా వాటిని పంపిణీ చేశారు. ఔత్సాహికులు వాటిని ఎలా చదివారు అనే దానిపై ఈ సమావేశం దృష్టి సారిస్తోంది. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమావిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, హైదరాబాద్ అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ రాహుల్ ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమాలలో ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా విశ్వవవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

# డా. వేణుగోపాలకృష్ణ కు డాక్టర్డే సన్మానం



నిర్మల్ జులై 2(తరణం బ్యూరో )నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా.వేణుగోపాల కృష్ణ ని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్మల్ కళకారుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించి డా|| వేణు గోపాల కృష్ణ ఇప్పటికే ఎన్నో జాతీయ,రాష్ట్ర ,జిల్లా స్థాయి పురస్కారాలు అందుకున్నారు.అలాగే 30సార్లు రక్త దానం చేశారు ఇటీవలే ప్రేమతో నాన్న లఘు చిత్రానికి ఉత్తమ, దర్శకుడు, నటుని గా నంది పురస్కారలందుకున్నారు. వైద్య రంగం, కళారంగం, సామాజిక సేవలు, రక్తదానం, ఇలా ఎన్నో విశేషాలున్న డా|| వేణు గోపాల కృష్ణ ని ఉత్తమ వైద్యాధికారి గా, ఉత్తమ కళాకారునిగా అభివర్ణిస్తూ ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ సంఘ సభ్యులు, అధ్యక్షులు అన్సారీ ఉపాధ్యక్షులు శోభ కోశాధికారి హరి బాబు,మురద్ అఫ్రోజ్..తో పాటు తిరుమల ఫార్మసీ అభిషేక్, వినోద్,.. ఉదయచంద్ర,... ,ప్రశాంత్ ,అంజి, అఖి, అన్వేష్ అరవింద్... ఐసీసీ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్, వంశీ.. పాల్గొని వేణు గోపాల కృష్ణ ని అభినందించారు.

# మాదారం గ్రామాన్ని కాపాడుకుందాం.గ్రామస్తులు

## కంకర క్వారీలు క్రషర్ల ఏర్పాటు రద్దుచేయాలని
## గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం, అధికారులకు
## వినతి పత్రాలు అందిస్తాం
## పంచాయితీ కార్యాలయం అవరణలో
## గ్రామసభలో అధికారులు, ప్రజలు



పఠాన్ చేరు, జులై 02 (తరణం ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని మాదారం గ్రామంలో నూతన కంకర క్వారీలు, క్రషర్ల ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మాదారం గ్రామంలో గ్రామసభ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామంలో ఇప్పటికే ఉన్న క్వారీలు క్రషర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తారు. ఈ వ్యవహారంపై పలుమార్లు మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన తూతూ మంత్రంగా విచారణ చేపట్టారని గ్రామ సభలో మండిపడ్డారు. సరైన న్యాయం జరిగే వరకు పోరాడు తామన్నారు. నూతన కంకర, క్వారీలు ప్రజల ఏర్పాటు వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. క్రషర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా సోమవారం మండల జిల్లా స్థాయి అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందించాలని నిర్ణయించారు. గ్రామస్తులకు ప్రభుత్వం న్యాయం జరిగేలా చూడాలని గ్రామస్తులు గ్రామసభలో కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నాయకులు, మహిళలు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వంజర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వానికి వినతి



ఖానాపూర్ జులై 2(తరణం బ్యూరో ) వంజరి కులస్తులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం సమావేశంలో తీర్మానం చేసింది వంజర్ కులస్తుల నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల్ గోసంపల్లి గ్రామంలో కులస్తులందరం సమావేశం ఏర్పడి వంజరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు మొదట తమ కులం 1966 లో ఎస్టిలో కొనసాగినదని అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా వంజర్ కులాన్ని ఎస్టీ జాబితాల నుండి తీసి బీసీ డీ లకు మార్చడం జరిగిందని తెలిపారు మా కులంలో చాలామంది పేదరికంలో ఉన్నారని,మా కులానికి అన్ని కులాల లాగే కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన గత ప్రభుత్వాలు ఈ ప్రభుత్వం కూడా మా కులాన్ని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అమందా శ్రీనివాస్ నా మెడ ధర్మరాజు సుదర్శన్ రాజలింగం బాలస్తూ రాజశేఖర్ తదితరులు ప్రకటనలో కోరారు

# జిల్లాలో భూగర్భ జలాలు కాపాడాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జూలై2 (తరణం బ్యూరో ) జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ అధికారి అనిత, జలశక్తి అభియాన్ సాంకేతిక అధికారి సుశాంత్ కుమార్ రాథా లతో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపునకు అన్ని రకాల చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 'నారీ శక్తీ సే జల్ శక్తీ ' అనే ఇతివృత్తంతో భూగర్భ జలాలు సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కడెం, స్వర్ణ, గడ్డెన్న వాగు ప్రాజెక్టులు, సదర్మాట్ బ్యారేజి ల ఆయకట్టు, సాగు విస్తీర్ణం తదితర అంశాలను కేంద్ర అధికారులకు వివరించారు. బోరు బావుల వద్ద నీటి లభ్యతను పెంచుటకై రీఛార్జ్ శాఫ్ట్ అనే అధునాతన పద్ధతిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలలో నీరు వృధా కాకుండా, భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గుంతలు తవ్వి నీటిని ఒడిసిపడుతున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి శుద్ధమైన త్రాగు నీటిని అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా యొక్క స్థితిగతులను, భూగర్భ జలాల కు సంబంధించిన డిఆర్డిఓ, నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జల శాఖల వారీగా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. అనంతరం కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెరిగేలా, భావి తరాలకు నీరు ఉండే విధంగా సంరక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, భూగర్భ జలాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస బాబు, పంచాయతీ రాజ్ ఈ ఈ శంకరయ్య, ఇర్రిగేషన్ ఈఈ లక్ష్మి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మున్సిపల్ చేర్మెన్ రాజురా సత్యం



ఖానాపూర్ జులై 2(తరణం బ్యూరో )ప్రజలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులకు సోకాకుండా ఇంటి పరిసరాలను పరిశుద్ధంగా ఉంచుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ ను వేయించినట్లు తెలిపారు పట్టణంలోని 5వ వార్డు టవర్స్ కాలనీలో వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని కాలనీలో నిల్వ ఉన్న నీటిలో మున్సిపల్ సిబ్బంది చే పరిశీలించామన్నారు సందర్భంగామాట్లాడుతూ వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి సీజనల్ వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా నిల్వ ఉన్న నీటిపై దోమలుఅనేక రకమైన బ్యాక్టీరియాలు ఏర్పడకుండా ఇంటి చుట్టుపక్కల సామాగ్రిలో నిల్వ ఉన్నటువంటి నీటిని తొలగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకులు పరిమి సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ మున్సిపాలిటీ మనాల శంకర్.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విశాఖ సెంట్రల్ జైలు సందర్శించిన హోంమంత్రి అనిత

## కృష్ణవేణి బ్లాకె తో పాటు అక్కడి ఆస్పత్రిని పరిశీలన



(విశాఖపట్నం,జూలై 2,తరణం ప్రతినిధి)ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విశాఖలోని కేంద్ర కారాగారాన్ని మంగళవారం సందర్శించారు. సెంట్రల్ జైల్లోని కృష్ణవేణి బ్లాక్ తో పాటు అక్కడి ఆస్పత్రి పరిసరాల్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జైలు అధికారుల నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు.

# వెట్టి చాకిరిలో చిన్నారులకు విముక్తి కలిగించాలి అధికారుల సమావేశంలోఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

నిర్మల్ జూలై2 (నిర్మల్ తరణం ) చిన్నారులను వెట్టి చాకిరీ బాల్యాన్ని కాపాడలని నిర్మల్ జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల అన్నారు అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో కల్సి పని చేసి వెట్టిచాకిరీ చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని ఎస్పి అధికారులకు పిలుపునిచ్చారుజూలై 1తారీఖు నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ 10 వ విడతలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటక్షన్, రెవన్యూ, విద్యా, వైద్యా, లేబర్, విభాగాలకు చెందిన అధికారులతో పాటు సూర్య నారాయణ అడిషనల్ ఎస్పి పర్యవేక్షణ లో బరోసా సెంటర్ ఇంచార్జ్ అధికారి జ్యోతిమని ఎస్ ఐ పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్కాన్ పదవ వ విడత గోడ ప్రతిని ఆవిష్కరించారు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... తప్పిపోయిన, వదిలేయబడిన, నిర్లక్షమ్ చేయబడిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, బాల కార్మికులుగా పనిచేస్తున్న 18 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించే విధంగా ప్రజల్లో అవగాహన పెంచాలని, ఇకపై రానున్న రోజుల్లో బాలకార్మికుల నిర్మూలకై ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించబడేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకుఎస్పీ జానకి సూచించారు. ముఖ్యంగా ప్రతినెల ఒకోక్క రంగాన్ని ఎంచుకోని ఆయా రంగాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి వారిని




వెట్టిచాకిరీ నుండి విముక్తి కలిగించాలని, ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్యరీత్యానేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ప్రజలకు హెచ్చరించారు ఈ సమావేశంలో సోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఎస్.ఐ జ్యోతిమని, జిల్లాలో గల చైల్డ్ వెల్ఫేర్, లేబర్ శాఖ, ఎ సి ఎల్ సి డబ్లిసి సి పి ఓ ఏ.హెచ్.టి.యు సిబ్బంది పోలీసు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# కొత్త నేర చట్టాలతో న్యాయసంక్షోభం

## -డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్.




హైదరాబాద్ జూలై 02 (తరణం బ్యూరో)నేరాలను నిరోధించడానికి ఉద్దేశించిన మూడు నేర న్యాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం జూలై ఒకటి నుంచి అమలు చేస్తోంది. వాటి అమలు వాయిదా వేయాలని న్యాయకోవిదులు పలు కారణాల వల్ల కోరుతున్నారు అని డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు.తగినంత చర్చ లేకుండా, వాటి అమలు వల్ల సామాన్యులకు జరిగే తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రజలలో ఇప్పటికే విశ్వాసాన్ని కోల్పోతున్న నేర న్యాయ వ్యవస్థ మీద పడే ఒత్తిడి, వాటి మీద అంచనాలు లేకుండా వాటిని అమలు చేయడం తీవ్రమైన సామాజిక పరిణామాలకు దారి తీస్తుందని అన్నారు.ఈ కొత్త చట్టాలను న్యాయ శాఖ రూపొందించలేదు, వీటిని హోం శాఖ రూపొందించిందని పాలకపక్ష శాసనకర్తలు తలలూపారు అని అన్నారు. ప్రతిపక్షం మొత్తాన్ని సస్పెండ్ చేసి వాటిని ఆమోదించారు అని నేర న్యాయ వ్యవస్థలో ముఖ్య భాగమైన న్యాయవాదుల సంఘాలతో చర్చించారా, అదీ లేదు. ప్రజాస్వామ్య పాలనలో ఇలాంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే ముందు చర్చలు, సంభాషణ అనివార్యం అన్న విశ్వాసం పాలకపక్షానికి మొదట ఉంటే, ఆ తర్వాత ఎవరితో ఎంత చర్చించాలి అనే ప్రశ్న తలెత్తుతుంది అని అన్నారు. ఎస్నోట్లరద్దు నిర్ణయానికి ముందు ఎంత చర్చ జరిగిందో, ఆ తర్వాత ఏం జరిగిందో మనం చూసాం.జూలై 1 తర్వాత జరిగే నేరాలను నేర న్యాయ సంహిత కింద నమోదు చేసినా, భారతీయ న్యాయ సురక్షా సంహిత (కొత్త క్రిమినల్ ప్రొసీజర్ కోడ్)ను మాత్రం పాత నేరాల విచారణకు కూడా వాడవచ్చు. ఏ అంశాలు నేరాలుగా పరిగణిస్తామో, వాటిని ఏ పద్ధతిలో విచారిస్తామో కూడా అంతే ముఖ్యం. నేర విచారణా పద్ధతి శిక్షగా రూపాంతరం చెందిన సమాజంలో ఇది మరింత ప్రధానమైన అంశం. ప్రస్తుతం విచారణలో ఉన్న చాలా నేరాలు వచ్చే ఐదేళ్ల నుంచి ఇరవై ఏళ్ల వరకు కొనసాగవచ్చు. కొత్త లేక పాత విచారణా పద్ధతి ప్రకారం పోలీసులు విచారణ చేశారనే వివాదాలు కోర్టు కేసులు కక్షిదారుల సహనాన్ని, నిందితుల స్వేచ్ఛను అన్యాయంగా పరీక్షించవచ్చు. కేసులు ఒక కొలిక్కి వచ్చే కాలం ఇప్పటికంటే మరింత పెరుగుతుంది.ప్రభుత్వం కొత్తగా తెచ్చిన చట్టాలు వలస పోకడలను అధిగమించాయనే ప్రభుత్వ వాదన రూపంలో, సారంలో చాలావరకు నిజం కాదు. ఈ చట్టాలు ప్రస్తుతం ఉన్న చట్టాలకు 95 శాతం నకలు. నేర శిక్షా సంహిత కొత్తగా 20 రకాల నేరాలను సృష్టించింది. వాటి సృష్టి అవసరమా కాదా అనే చర్చ జరగలేదు. 33 నేరాలకు జైలు శిక్షలను పెంచింది. 23 నేరాలకు కనిష్ట శిక్షను ఖరారు చేసింది. అంటే న్యాయ వ్యవస్థకు ఈ శిక్షల విషయంలో ఉండే విచక్షణాధికారాన్ని నేర శిక్షా సంహిత తొలగించింది. నేరాలకు సామాజిక ఆర్థిక మూలాలు ఉంటాయనే గుర్తింపు వల్ల న్యాయస్థానాలకు ఈ అధికారాలు ఇవ్వబడ్డాయి. ఈ చట్టం కొన్ని చిన్న నేరాలకు సమాజ సేవ లాంటి శిక్షలను ప్రతిపాదించినంత మాత్రాన, దానికి కఠిన స్వభావం మరుగున పడిపోదు. ఇదంతా పాలనలో కఠినమైన నిర్ణయాలు అవసరం అనే పాలకపక్ష వైఖరికి అనుగుణంగా ఉంది.ప్రజలకు రాజ్యాంగంలోని 21వ అధికరణం జీవించే హక్కుకు, స్వేచ్ఛకు హామీ పడింది. వీటిని రక్షించడం నేర న్యాయవ్యవస్థ ముఖ్య కర్తవ్యం. అది రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా తయారైన చట్టాల ద్వారా జరగాలి. ఆచరణలో నేర న్యాయ చట్టాల అమలు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉందా అనే కాపలాదారు పాత్రను న్యాయ వ్యవస్థ పోషించాలి. గత యాభై ఏళ్లుగా అమలులో ఉన్న చట్టాలు ప్రభుత్వాలు దుర్వినియోగం చేయకుండా న్యాయవ్యవస్థ సూత్ర రీత్యా కొంతవరకు అడ్డుకుంది. చట్టాలకు పరిధి పరిమితులను విధించి కొంత స్పష్టత ఇచ్చింది. కానీ ఈ కొత్త చట్టాలు ఉద్దేశపూర్వకంగా అస్పష్టంగా రూపొందించబడ్డాయనేది ముఖ్యమైన ఆరోపణ. ఈ చట్టాలలోని అస్పష్టత ప్రభుత్వ నిరంకుశ అధికారాన్ని బలోపేతం చేస్తుంది, ప్రజల హక్కులకు ప్రమాదకారిగా మారుతుంది అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళన నిరాధారం కాదు.పై అనుమానాలకు బలం చేకూర్చే విధంగా కొత్త చట్టాలు రూపొందించారు. ప్రభుత్వ అధికారాల మీద ఇప్పటికే న్యాయ వ్యవస్థ విధించిన పరిమితులను అధిగమించి అధికారాలను చేజిక్కించుకోవడానికి జరిగిన ప్రయత్నం వాటిలో కనిపిస్తుంది.

ఉదాహరణకు దేశద్రోహం అనే నేరం వలసవాదానికి గుర్తు అని ప్రకటించి దాని అమలును సుప్రీంకోర్టు నిలిపివేసింది. కానీ నేర న్యాయ సంహితలో సెక్షన్ 150 ద్వారా మరింత ప్రమాదకర రూపంలో అది పునఃప్రత్యక్షమైంది. ఈసారి దేశ ఐక్యత, సమగ్రత అనే అమూర్త రూపం తీసుకుంది. ఇది సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయాన్ని నిరాకరించడమే. ఈ పేరు మీద ఏమి జరుగుతుందో ఊహించుకోవడం కష్టం కాదు.మరొక సామాన్య విషయంలో నేర సురక్ష సంహిత చేసిన మార్పు చూద్దాం. ఒక బాధితురాలి నుంచి ఫిర్యాదు రాగానే మొదటి ప్రాథమిక నివేదిక తక్షణమే నమోదు చేయాలని లలితకుమారి వెర్సెస్ ఉత్తర్‌ప్రదేశ్ అనే తీర్పులో సుప్రీంకోర్టు నిర్దేశించింది. జరిగిన సంఘటనకు సంబంధించిన వాస్తవాలు కల్తీ లేకుండా, అతిశయోక్తులు లేకుండా నమోదు కావాలంటే ఎఫ్ఐఆర్ వెంటనే నమోదు కావాలనేది ఆ తీర్పు సారాంశం. వ్యాపార సంబంధమైన కొన్ని నేరాల విషయంలో మాత్రం ప్రాథమిక పరిశీలన- (పరిశోధన, విచారణ కాదు) -తర్వాత మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నిర్దేశించింది. ఈ తీర్పును పోలీసులు అన్ని రకాల కేసులలో దుర్వినియోగం చేస్తున్నారనేది వాస్తవం. అరుదుగా తప్ప, పోలీసు స్టేషన్లలో రోజుల తరబడి పంచాయతీలు చేసి, ఉత్తర దక్షిణల మీద ఆధారపడి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సగటు పౌరుడి అనుభవం. ఈ కొత్త చట్టం ఈ దుర్వినియోగానికి చట్టబద్ధత కల్పించింది. ఏడు ఏళ్ల వరకు శిక్ష పడే నేరాలలో అన్నింటిలో ప్రిలిమినరీ ఎంక్వయిరీ తర్వాతే కేసులు నమోదు చెయ్యాలని ఇది నిర్దేశిస్తుంది. ఇది పోలీసులు అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం కల్పించడం. అరెస్ట్ చేసే అధికారం, అరెస్ట్ చేయడానికి కారణాలు ఉండడం వేరు వేరనే స్పృహలేని ప్రస్తుత పోలీస్ వ్యవస్థలో, అనుమానం మీద ఎవరినైనా అరెస్ట్ చేసే అధికారం ఈ చట్టాలు ఇచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రస్తోగి ఊపా కేసులు పేరు మీద ఇప్పటివరకు ఎంతటి హక్కుల అణచివేత జరిగిందో అందరికీ తెలుసు. కనీసం ఊపా చట్టంలో ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎవరి మీద, కేసులు నమోదు చేయడానికి లేదు అనే రక్షణ ఉంది. ఇది కఠినమైన చట్టం కాబట్టి, హోమ్ సెక్రటరీ లాంటి ఉన్నతాధికారులు, వివేచన ఉపయోగించి అనుమతి ఇస్తారు అని ప్రభుత్వం చట్టం చేసినప్పుడు ఇచ్చిన సమర్ధన. ఆచరణలో అదంతా నిజం కాదని చాలా కేసులు రుజువు చేశాయి. ఆచరణలో అది ఒక సాంకేతిక అనుమతిగా దిగజార్చి (నిర్దోషిగా నిరూపితమైన ఒక నిందితుడిని ఇదే వాదనతో మరో రెండేళ్లు జైలుకు పంపింది మన సర్వోన్నత న్యాయస్థానం) పదేళ్ల పాటు చాలా మందిని జైళ్లలో నిర్బంధిస్తే, న్యాయస్థానాలు నింపాదిగా నిర్దోషులుగా ప్రకటించడం ఆనవాయితీ అయింది. విచారణ క్రమమే నిందితులకు ప్రమాదకరంగా మార్చిన వైనం చూసాం. ఊపా చట్టంలో ఉన్న ఆ మాత్రం రక్షణ పౌరులకు దేనికి అనుకున్న ప్రభుత్వం దానిలోని చాలా సెక్షన్లను నేర న్యాయ సంహితలో చేర్చింది. ఇది చాలా ప్రమాదకరం అని ఇందిరా జై సింగ్ లాంటి న్యాయ నిపుణులు అంటున్నారు. ఊపా చట్టం పరిణామాలు రోజువారీ జీవితంలో అందరూ ఎదుర్కొనే పరిస్థితి రావచ్చనేది ఆందోళన.ఈ కొత్త చట్టాలను ప్రజాస్వామిక న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానంలో ఖచ్చితంగా సవాలు చేస్తారు. తన న్యాయస్థానంలో ఈ చట్టాలు సవాలుకు రావచ్చు అనే స్పృహ లేకుండా వాటికి స్వాగతం పలికిన ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి నుంచి మనం ఏమి ఆశించలేకపోవచ్చు. న్యాయవ్యవస్థలో చట్టబద్ధ పాలన పట్ల, రాజ్యాంగ స్ఫూర్తి పట్ల విశ్వాసం ఉన్నవారు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే ఈ చట్టాలు రద్దు చేయబడవచ్చు. కానీ జీవితంలో కనీసం సామాన్యులకు ప్రాధమ్యాల పట్ల ఉన్న స్పృహ, విచక్షణ కూడా లేనట్లు నటిస్తున్న సర్వోన్నత న్యాయస్థానం ఒక ఐదేళ్ల తర్వాత సాకల్యంగా ఈ చట్టాలు రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించవచ్చు. అప్పటికి ఎంతమంది ప్రజలు మూల్యం చెల్లించుకున్నారు అనే అంచనా లేకపోవచ్చు. ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో తీర్పు 2020లో వచ్చి వుంటే నేటి రాజకీయ పరిస్థితి ఇంకోలా ఉండేది కదా?ఈ చట్టాలు సృష్టించబోయే సమస్యలను అంచనా వేయడం అసాధ్యమేమీ కాదు. దేశంలో ఏడాదికి సుమారు 60 లక్షల మంది నిందితులను పోలీసులు నిర్బంధిస్తారు. అందులో పది లక్షల మందికి న్యాయస్థానాలు శిక్షలు విధిస్తే, పదిలక్షల మందిని నిర్దోషులుగా విడుదల చేస్తున్నాయి. వీళ్లలో చాలామంది నెలనుండి మూడు నెలలు జైలులో మగ్గిన తర్వాతే నిర్దోషులుగా బయటపడతారు. ఏడాదిలోపు నిర్ణయించబడేవి చిన్న చితక కేసులు మాత్రమే. మిగిలిన 40 లక్షల కేసులలో నిందితులు ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు, తమ ఆర్థిక, సామాజిక స్తోమత బట్టి కోర్టుల చుట్టూ తిరుగుతుంటారు. ఇదంతా ఒక్క ఏడాదిలో. సకాలంలో బాధితులకు న్యాయాన్ని అందించే నేర న్యాయ వ్యవస్థను సృష్టించడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయకపోవడంతో సమస్య ఇంత తీవ్రంగా మారింది. యుద్ధకాలంలో లాభాలు పెరిగినట్టు, కోవిడ్ సంక్షోభం తర్వాత బిలియనీర్లు పుట్టుకొచ్చినట్టు, అస్తవ్యస్తమైన న్యాయ వ్యవస్థలో కొందరికి మంచి ప్రయోజనాలు కలగవచ్చు. ఈ మొత్తం వ్యవహారం పట్ల అసహనంతో ఉండే సామాన్య ప్రజానీకం 'తక్షణ న్యాయం' పేరుతో న్యాయబద్ధ పద్ధతులకు అతీతంగా నిందితులను శిక్షించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో కొత్త నేర చట్టాలు అమలు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను దానికున్న మద్దతును అర్థం చేసుకోవాలి. ఈ న్యాయ సంక్షోభాన్ని ఎదుర్కోడానికి రాజ్యాంగం మీద విశ్వాసం ఉన్నవారందరూ నడుం బిగించాలి అని అన్నారు.

03.07_Thur-Tharanam 1-8.qxd 7/2/2024 7:51 PM Page 7



# విశాఖ నుంచి పూరీ రథయాత్రకు ప్రత్యేక రైళ్లు



(విశాఖపట్నం.జూలై2,తరణం ప్రతినిధి)పూరీ జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా ఈనెల 6,14,16 తేదీల్లో విశాఖ-పూరీ ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేరు డీసీఎం సందీప్ తెలిపారు.మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖలో బయలుదేరి అదే రోజు రాత్రి పూరీ చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో పూరీ-విశాఖ స్పెషల్ ఈనెల 8, 16,18 తేదీల్లో అర్ధరాత్రి 1.45 గంటలకు బయలుదేరి అదే రోజు ఉదయం పదిన్నర గంటలకు విశాఖ చేరుకుంటుందని తెలిపారు.

# పండగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సిద్ధవటం జూలై 02(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) టక్కోలి గ్రామపంచాయతీలోని పలు గ్రామాలలో వేకువ జామునే పింఛన్ ప్రతి ఇంటి తలుపు కొట్టి అధికారులతో మమేకమై తెలుగు తమ్ముళ్లు గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి అవ్వ తాతలకు వికలాంగులకు పింఛన్ పంపిణీ చేశారు.కూటమి పార్టీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు మాకు ఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమినేతల పండుగ వాతావరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగ ముని రెడ్డి తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఏపీపిజీ సెట్ లో మొల్లేటి మృదుల కు రాష్ట్రస్థాయిలో పదోవ ర్యాంకు



(అనకాపల్లి.జూలై2,తరణం ప్రతినిధి)అనకాపల్లి జిల్లా మునగపాక మండలం గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల చినఅప్పారావు (పెద్ద మనవరాలు మృదుల) పెద్ద కుమార్తె వనిత పుత్రిక మృదుల తన స్వగ్రామమైన వాడ్రాపల్లి గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు.తన విద్యాభ్యాసం నిమిత్తం విశాఖలో ఉంటూ విద్యలో తనదైన శైలిలో తర్ఫీదు పొందుతూ అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారు మృదుల. ఇటీవల విడుదల చేసిన ఏపీ పీజీ సెట్ ఫలితాల్లో బోటనీ విభాగంలో మొల్లేటి మృదుల రాష్ట్రస్థాయిలో పదోవ ర్యాంకు సాధించారు.మృదుల రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకు సాధించడంతో అటు వాడ్రాపల్లి గ్రామానికి,ఇటు గవర్లఅనకాపల్లి గ్రామానికి మంచి పేరు రాష్ట్రస్థాయిలో తీసుకువచ్చిన సుభపరిణామమిది,మొల్లేటి మృదుల అత్యున్నతమైన ర్యాంకు సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రుల

వెంకటవనిత,రామప్పనాయుడు,అమ్మమ్మలు,నానమ్మలు,సోదర,సోదరీమణులు,పలువురు గ్రామ పెద్దలు,పలువురు సమాజ హితం కోరే సామాజికవేత్తలు, సంఘ సంస్కర్తలు అభినందనలు తెలిపారు. మృదుల విద్యలో అత్యున్నత ర్యాంకు సాధించడం పట్ల వినియోగదారుల హక్కు చట్టం రాష్ట్ర అవార్డు గ్రహీత, ఎ.పి,తెలంగాణ రాష్ట్రాల పబ్లిక్ ఫోరం సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు (జగన్) ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# దేశవ్యాప్తంగా జూలై 4వ తేదీన విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి.

## నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి.
## లీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలి.
## ఏ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్.



మదనపల్లి జులై 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జూలై 4 వ తేదీన జరిగే దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండని ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బీటి కళాశాల లో అయన మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందని తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, బాధ్యత రాహిత్యంతో పరీక్షలు నిర్వహించారని విమర్శలు గుప్పించారు. నీట్ పరీక్ష లీకేజీ తెర వెనుక కుంభకోణం, నీట్ పీజీ పరీక్షను 12 గంటల ముందు వాయిదా వేయడం యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థులలో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. నీట్ స్కాంపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా తయారు చేశారని, బిజెపి పాలనలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కొత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గించేశారన్నారు. 2018-19, 2021-2022 దేశంలో 61885 పాఠశాలలు మూసివేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేశారని, దేశంలో విద్యా మరియు ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా జులై 4వ తేదీన దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల ఐక్యత విద్యార్థి సంఘాలు బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్లో అన్ని విద్యాసంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి లూయిసా ,జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ గంగారాణి, మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్ , సుప్రజ, సోఫియా, కవిత, భరత్, అఖిల్ , వరుణ్ లు పాల్గొన్నారు


# దేశవ్యాప్తంగా జూలై 4వ తేదీన విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి.

## నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి.
## లీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలి.
## ఏ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్.

మదనపల్లి జులై 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జూలై 4 వ తేదీన జరిగే దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండని ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బీటి కళాశాల లో అయన మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందని తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, బాధ్యత రాహిత్యంతో పరీక్షలు నిర్వహించారని విమర్శలు గుప్పించారు. నీట్ పరీక్ష లీకేజీ తెర వెనుక కుంభకోణం, నీట్ పీజీ పరీక్షను 12 గంటల ముందు వాయిదా వేయడం యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థులలో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. నీట్ స్కాంపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా తయారు చేశారని, బిజెపి పాలనలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కొత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గించేశారన్నారు. 2018-19, 2021-2022 దేశంలో 61885 పాఠశాలలు మూసివేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేశారని, దేశంలో విద్యా మరియు ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా జులై 4వ తేదీన దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల ఐక్యత విద్యార్థి సంఘాలు బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్లో అన్ని విద్యాసంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి లూయిసా ,జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ గంగారాణి, మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్ , సుప్రజ, సోఫియా, కవిత, భరత్, అఖిల్ , వరుణ్ లు పాల్గొన్నారు




# పాఠశాలలో స్పెల్ 3 టీచ్ టూల్ ట్రైనింగ్



రాజంపేట.జూలై.2(తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రెండవ రోజు స్పెల్ 3 టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపా ధ్యాయులు భారతి,రాజంపేట,పుల్లంపేట మండల విద్యాశాఖధికారులు రఘునాధ రాజు,చక్రధర్ రాజు తదితరులు ఆధ్వర్యం లో వహించారు. ఉదయము 9 గంటలకు నుచి జరిగిన ఈ నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయు లకు అబ్జర్వర్లుగా వారి విధి నిర్వహణలో ఎలా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే బోధనా అంశాలను పరిశీలించాలి అనే అంశంపై,అదే విధంగా అనంతరం వారి యొక్క పనితీరును ఎలా నివేదించాలి అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు.ఈ ట్రైనింగ్ కార్యక్రమం జూలై ఒకటవ తేదీ నుంచి తొమ్మిది రోజులు పాటు రాయచోటి గవర్నమెంట్ డైట్ కాలేజీలో, రాజంపేట కొత్త బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

# ముఖ్యమంత్రికి విభిన్న ప్రతిభావంతుల పాలాభిషేకం




రాజంపేట.జూలై.2 తరణం ప్రతినిధి)మన్నూరు లోని విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ తమకు మూడు వేల నుండి ఒకేసారి రూ. 6వేలు వరకు పింఛన్లు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ చెంగమ్మ, మైనారిటీ నాయకులు ఎస్.కె కరీం పాల్గొని మాట్లాడుతూ సామాజిక పింఛన్లు రూ 4 వేలు, విభిన్న ప్రతిభావంతులకు రూ 6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ 15 వేలు పెంచిన ఘనత చంద్రబాబు, పవన్ లకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుపాకుల భాష, విభిన్న ప్రతిభావంతుల పుల్లంపేట మండల అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్ భాషా, సభ్యులు శ్రీనివాసులు, వక్కల సుధాకర్, వెంకటప్రసాద్, జైనుల్, షమీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, హాస్టళ్లలో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-విద్యా, సంక్షేమ, ఆరోగ్య, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం**



కడప, జులై 2 (తరణం బ్యూరో) : జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్ళలో ఆరోగ్యకర, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని.. విద్యా, సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ గణేష్ కుమార్ తోకలిసి.. ఎంఈవోలు, సంక్షేమ శాఖలు, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాజాగా ఖాజీపేట బాలికల పాఠశాలలో నీటికలుషితం, విద్యార్థుల అస్వస్థతపై.. తీవ్ర స్థాయిలో ఆయన స్పందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆరోగ్యకర, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని, అందుకోసం మండల విద్యాశాఖాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తాజాగా ఖాజీపేట మనడలంలో బాలికల పాఠశాలలో నీటి కలుషితం, విద్యార్థులు అస్వస్థతకు గురికావడం పట్ల.. ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా... అన్ని సంక్షేమ శాఖల అధికారులు సంబందిత హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల పారిశుద్ధ్యంపై మూడు రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. వైద్యాధికారులు ఆయా మండలాల్లో ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో పాఠశాలల విద్యార్థుల్లో అభగహన కల్పించాలన్నారు.ప్రధానంగా ఎంఈఓలు, ఎంఈ వో-2 లు అందరూ మండల పరిధిలోని పాఠశాలల్లో వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ



చర్యలను పరిశీలించాలన్నారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి వాటర్ ట్యాంకులని శుభ్రం చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో వెంటనే వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి.. క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సౌకర్యాలకు ఎలాంటి కొరత లేకుండా.. బాధ్యతతో సదుపాయాలను సమాకూర్చాలన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి.. భోజన శాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. హాస్టళ్లలో విధిగా పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే.. పిల్లల శుభ్రత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోషక విలువలున్న ఆహారం అందించేలా సంక్షేమ శాఖల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పారిశుద్ధ్యం, శుద్ధమైయిన.ఆహారపు లావాట్ల గురించి తెలియజేయాలన్నారు. డయేరియా, ప్రజారోగ్య భద్రత, పారిశుద్ధ్య చర్యలు చక్కబెట్టేందుకు జిల్లా స్థాయి నుండి మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో వాటర్ ట్యాంకులన్నింటినీ వెంటనే శుభ్రపరిచి ఎక్కడ ఓపెన్ ట్యాంకులు లేకుండా చూడాలన్నారు. డయేరియా, కలరా లాంటి వ్యాధులు ప్రభళకుండా ఆరోగ్య భద్రతా, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలన్నారు.అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతి గ్రామంలో అన్ని గృహాలలో కుళాయి నీటి సదుపాయం నిర్వహణ పనులను పరిశీలించి.. రాండంగా నీటి పరీక్షించాలన్నారు. ఎక్కడా కూడా పారిశుద్ధ్య లోపం కనిపించకుండా చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, మైనార్టీ, ఎస్సి కార్పొరేషన్ ఈడి, బీసీ వెల్ఫేర్ అధికారి డా. వి. బ్రహ్మయ్య, డిజేబుల్, మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి కృష్ణ కిశోర్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఇమ్రాన్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్ ను కలిసిన ఊటుకూరు మాజీ సర్పంచ్



రాజంపేట.జూలై. 2 (తరణం ప్రతినిధి)పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఊటుకూరు మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే జనసేన నుంచి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న పి.హరిప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిరువురుని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అపూర్వ రాజకీయ అనుభవం కల వ్యక్తి రామచంద్రయ్య

**- బొబ్బిలి**



ఒంటిమిట్ట జూలై 2 తరణం విలేఖరి అపూర్వ రాజకీయ అనుభవం కలిగినటువంటి వ్యక్తి చెన్నం శెట్టి రామచంద్రయ్య అని ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. ఆయన మంగళవారం ఒంటిమిట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెన్నం శెట్టి రామచంద్రయ్య ఒకసాదాసీదా వ్యక్తి కాదని, అపూర్వమైన రాజకీయ అనుభవం కలిగిన శక్తి అని కొనియాడారు. ఆయన గతంలో ఒకసారి ఎమ్మెల్యే గాను, రెండుసార్లు మంత్రిగాను పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. ఆయన ఇప్పుడు ఎమ్మెల్సీ పదవికి నామినేషన్ వేయడం శుభపరిణామని అన్నారు. రాజకీయ అనుభవం కలిగిన రామచంద్రయ్య అన్ని వర్గాల వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, అన్ని వర్గాల వారికి ఆదర్శంగా నిలుస్తూ, అన్ని వర్గాల వారితో మమేకమై మెలిగేవారని అన్నారు. ఇలాంటి రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి మరెన్నో రాజకీయ పదవులను అలంకరించడం గర్వకారణమని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి భరించడానికి సహకరిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, యువ నాయకులు నారా లోకేష్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, సహకరిస్తున్న ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్[సఖి]

**-కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి. ఎస్ బాబా ఫక్రుద్దీన్**



కడప, జూలై 2 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి. ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను(సఖి) విజిట్ చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు . ఒకే చోట అనేక సేవలు కలవు. రిజిస్టర్స్ ను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం ,మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం



,తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు ,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు , బాల్య వివాహాలు, కిడ్నాప్లు , సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు అని అన్నారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మహిళలకు 181 ఉమెన్ హెల్ప్ లైన్, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్ మొదలగు టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ కలెక్టర్ హరీంద్ర ప్రసాద్



(విశాఖపట్నం.జూలై02,తరణం ప్రతినిధి)విశాఖ కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ నియమితులయ్యారు.ఈ మేరకు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కలెక్టర్గా ఉన్న డా.ఎ.మల్లికార్జున వారం క్రితం బదిలీ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తాత్కాలికంగా కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్వతీపురం మన్యం కలెక్టర్గా శ్యామ్ ప్రసాద్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ కె. విజయ నియమితులయ్యారు.

# నీటి వసతులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- ఎంఈఓ**

ఒంటిమిట్ట జూలై 02 తరణం విలేకరి ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలలలో గల అన్ని రకాల నీటి టాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆయన మంగళవారం ఒంటిమిట్టలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలోని విద్యాశాఖ అధికారులకు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి కడప కలెక్టరేట్ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. పలు రకాల సూచనలు అందజేశారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో డయేరియా సంభవిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులను కోరారు. ఎవరికైనా డయేరియా లక్షణాలు ఉన్న యెడల వెంటనే సంబంధిత వైద్య సిబ్బందికి, విద్యా సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ప్రతినెల రెండవ మరియు నాలుగవ శుక్రవారం లో అన్ని రకాల నేటి ట్యాంకులను శుభ్రపరుచుకోవాలని, అందులోకి సంబంధించిన ఫోటోలను, డిక్లరేషన్ ఫామ్ ను,



నివేదికలను ఒంటిమిట్ట ఎంఆర్సి కార్యాలయానికి రెండు రోజులలో సమర్పించాలన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.